పత్రికాప్రకటన　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　కాకినాడ, 1.9.2018

కేరళ వరద బాధితుల సహాయానికి 130 టన్నుల బియ్యం అందించిన జిల్లా రైస్ మిల్లర్ల సంఘం

ఇటీవల భారీ వరదల రూపంలో పెను విపత్తును ఎదుర్కొన్న కేరళ ప్రజల సహాయానికి జిల్లా రైస్ మిల్లర సంఘం 130 టన్నుల బియ్యాన్ని అందించింది. కేరళకు ఈ బియ్యం తీసుకువెళుతున్న 6 లారీలకు శనివారం సాయంత్రం కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా జెండా ఊపి పంపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని పెద్ద మనసుతో ఆదుకునేందుకు తూర్పుగోదావరి జిల్లా ప్రజలు సదా సంసిద్ధంగా ఉంటారని, వరద బాదితులకు సహాయం అందించాలని కేరళ నుండి విజ్ఞప్తి వచ్చినప్పటి నుండి పలు రూపాల్లో సహాయాలను పంపామన్నారు. మానవీయ దృక్పధంతో ఈ సహాయాలను అందిస్తున్న సంస్థలు, వ్యక్తులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆదే బాటలో జిల్లా రైస్ మిల్లర్ల సంఘం 130 టన్నుల జయ రకం బియ్యాన్ని కేరళ వరద బాదితులకు అందించడం ముదావహమన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున, డిఎస్ఎ పి.ప్రసాదరావు, డియం సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఈఎన్ జయరామ్, జిల్లా రైస్ మిల్లర్స్ సంఘం అధ్యక్షులు అంబటి రామకృష్ణారెడ్డి, ఎక్స్‌పోర్టర్స్ సంఘం అధ్యక్షులు బి.వి.కృష్ణారావు, లక్ష్మీనారాయణ, సత్తి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)